తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
13 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :



# ఎన్నికల హామీలను పక్కాగా అమలు చేస్తాం

## ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి శ్రీధర్ బాబు..

**ముత్తారం ఏప్రిల్ 13(జనంసాక్షి)**
ఎన్నికలలో సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పక్కగా అమలు చేసిన తర్వాతనే వచ్చే ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు వర్ధంతి పురస్కరించుకొని సోమవారం మండలంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు కేశనపల్లి లో శ్రీపాద రావు 27వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ముత్తారంలో నిరుపేద కుటుంబాల ఇద్దరికీ ఇందిరమ్మ ఇల్లు కొరకు ముగ్గు పోశారు అనంతరం మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని స్వర్గీయ శ్రీపాద రావు స్మారకార్థం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీపాదరావు మంథని నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేశారని తండ్రి ఆశయసాధనాలో భాగంగా ఈ ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమం కొరకు పథకాలను రూపొందించి పక్కాగా అమలు చేయడం జరుగుతుందన్నారు ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల అమలును ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ఉచిత బస్సు ఉచిత కరెంటు 500 సిలిండర్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు మండలంలో కంటి వద్ద శిబిరం విజయవంతం కి కృషి చేసిన మంత్రి వ్యక్తిగత సహాయకుడు మహేందర్ యాదవ్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రామారావు రామగుండం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కన్ సింగ్ ఠాకూర్ మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్ కటకం మృత్యుంజయం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య మండలంలోని పలువురు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# ఎండ తీవ్రత పై పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (జనంసాక్షి):**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఏప్రిల్ 16 నుండి మే 15 వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వేసవిలో ఎండ తీవ్రత దృష్ట్యా వడ దెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై పోస్టర్ ఆవిష్కరిం చిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.వేసవి కాలంలో తీవ్ర వడగాలులు నమోదవుతున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ వడదెబ్బ కారణంగా ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడకుండా ఉండేందుకు జిల్లా పరిపాలన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో తాగునీటి సరఫరా, చలివేంద్రాల ఏర్పాటు, ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు ,ఓఆర్ఎస్ నిల్వలు, బహిరంగ ప్రదేశా లలో అవగాహన కార్య క్రమాలు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు వంటి సున్నిత వర్గాల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచించారు. పుష్కలంగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు.అలాగే, జిల్లా వ్యాప్తంగా బస్ స్టాండ్లు, మార్కెట్లు, పనిస్థలాల్లో తాగునీరు

వార్తా లోపలి పేజీలో

### నాన్న చూపిన బాటలోనే..

# నడుస్తున్నా..!

- ఆఖరి శ్వాస వరకు "మంథని" ప్రజల కోసమే పని చేస్తా..!
- శ్రీపాదరావు వర్ధంతి వేడుకల్లో వారి తనయుడు, మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ( జనంసాక్షి ) :**
తన నాన్న చూపిన బాటలోనే నడుస్తున్నానని, ఆఖరి శ్వాస వరకు "మంథని నియోజకవర్గ " ప్రజల కోసమే పని చేస్తా..! అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తన తండ్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ దుదిల్ల శ్రీపాద రావు 27 వ వర్ధంతి సందర్భంగా సోమవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శ్రీపాద చౌక్ వద్ద శ్రీపాదరావు విగ్రహానికి, రావుల చెరువు కట్ట వద్ద శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మంథని మున్సిపాలిటీ లోని శ్రీపాద కాలనీలోని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీపాద రావు విగ్రహాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే , మక్కాన్సింగ్ లతో కలిసి ఆవిష్కరణ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవంతో పాటు ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే మంత్రి క్యాంప్ కార్యాలయంలో శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ప్రతిమ హాస్పిటల్ వాళ్ళు నిర్వహిస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంపును మంత్రి ప్రారంభించారు. స్కూల్ పిల్లలకు వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు.

మిగతా 2లో

# చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదలకు దారి తీస్తున్నది

- నిత్యం ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడినాయి..
- ప్రమాదాల నివారణ మనందరి కర్తవ్యం కావాలి..
- "అరైవ్ ..అలైవ్" లో ఎమ్మెల్యే, కలెక్టర్, సిపి..




**తిమ్మాపూర్ ఏప్రిల్ 13..(జనంసాక్షి)**
రోడ్డు ప్రమాదాల నివారణ మనందరి కర్తవ్యం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే ,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి కార్యాచరణ లో భాగంగా కరీంనగర్ జిల్లా,తిమ్మాపూర్ మండలం,రామకృష్ణకాలనీలో సోమవారం నిర్వహించిన ఆరైవ్-అలైవ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు అధికామౌతున్న నేపథ్యంలో వాటిని నివారించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిన ఉదంతాలు అనేకంగా ఉన్నాయని,ఇందుకు రామకృష్ణ కాలనీకి చెందిన చెన్నాడి చెంద్రారెడ్డి కుటుంబమే ఉదాహరణగా ఆయన చెప్పుకొచ్చారు.చిన్ని నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు కారణమవుతోందని

మిగతా 2లో

# చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదలకు దారి తీస్తున్నది





ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు భద్రతపై తగిన చర్యలను చేపడుతున్నప్పటికీ రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉన్నాయని,వాహనాల సంఖ్య పెరగడం, అతి వేగం,డ్రైవింగ్ లో నిర్లక్ష్యం, మందుతాగి వాహనాలు నడపడాలు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నా యన్నారు. ముఖ్యంగా డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు కూడా తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారకులు కావడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు మేల్కొని డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే పిల్లలకు బైక్ లు ఇవ్వవద్దన్నారు. జాతీయ రహదారిలో ఉన్న రామకృష్ణ కాలనీ నుంచి నిత్యం తాను నియోజవర్గ పర్యటనలు వెళుతుంటానని,పలు ప్రమాదాలను తాను స్వయంగా చూసిన ఉదంతాలు ఉన్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రోడ్డు భద్రతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నద న్నారు. నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వల్లనే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని,ఈ ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు తమ వారిని పోగొట్టుకొని అనుభవిస్తున్న క్షోభ,వారి వేదనలు విన్నప్పుడల్లా హృదయం ద్రవిస్తుందన్నారు.చిన్నపాటి నిర్లక్ష్యం, అజాగ్రత్తలు పెద్ద ప్రమాదాలకు కారణమవుతున్నా యన్నారు. ప్రమాదాల నివారణే కోసమే ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రజలకు,వాహనదారులకు విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు.అంతేకాకుండా అన్ని విభాగాల అధికారులను సమన్వయ పరుస్తామన్నారు. ప్రమాదాల నివారణ చర్యలు మరింత కట్టుదిట్టం చేస్తామన్నారు. కరీంనగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారించే విషయంలో ప్రజ లకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తున్నా మన్నారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు.బైకులపై ట్రిపుల్ రైడింగ్ చేయడం, హెల్మెట్ ధరించపోవడం కారణంగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించే విషయంలో జాతీయ రహదారిలో ఉన్న గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు సహాయ చర్యల్లో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కళ్ల ముందే ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోక పోవడం అన్యాయమని,ఘటన జరిగి నప్పుడు అక్కడే ఉన్న వ్యక్తులు సెల్ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీస్తుంటారే తప్ప క్షతగాత్రులకు సాయపడకపోవడం అమానవీయమని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల గురించి సమాచారం ఇచ్చిన వారికిగాని,క్షతగాత్రులను ఆస్పత్రులకు తీసుకువెళ్లిన వారిపైగాని ఎలాంటి కేసులుండవని,పోలీసు స్టేషన్ చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు.ఇప్పటికైనా అపోహను వీడి రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్నవారు క్షతగాత్రులకు సహాయ చర్యల్లో పాల్గొనాలని సీపీ కోరారు.అనంతరం సీపీతో కలిసి ఎమ్మెల్యే పలువురు వాహన చోధకులకు హెల్మెట్లను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముందు గ్రామ చౌరస్తాలో ప్రమాద నివారణకు సంబంధించి భద్రతా నియమాలు పాటిస్తామంటూ గ్రామస్తులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్,రామకృష్ణ కాలనీ గ్రామ సర్పంచ్ గుజ్జ శ్వేత,తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో మల్హోత్రా,తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్,తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,శ్రీగిరి రంగారావు, నుస్తులాపూర్ సర్పంచ్ తుమ్మనపల్లి సంధ్య, పోరండ్ల సర్పంచ్ అసోద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాన్న చూపిన బాటలోనే..నడుస్తున్నా..!

మంథని లక్ష్మీనారాయణ టెంపుల్ వద్ద 13 వార్డు సంబంధించి వార్డు కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. టూరిజం నుంచి రూ. 1 కోటి 98 లక్షలతో రావుల చెరువు కట్ట డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు జనక్ ప్రసాద్, అయిత ప్రకాశ్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు, మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, శ్రీపాదరావు, శ్రీధర్ బాబు, శ్రీను బాబు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపల్ లో కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక



**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)**

సిరిసిల్ల పురపాలక సంఘంలో కో- ఆప్షన్, మైనార్టీ కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా నలుగురిని కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నారు. టి,ఆర్,ఎస్ పార్టీ బలపరచిన వారిలో నంది శంకర్, సయ్యద్ సోహెల్, కొండ అనూష శ్రీనివాస్, సయ్యద్, తస్లీమాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణస్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వీరిని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎం,సీ,ఎస్ చైర్పర్సన్ జిందం కళాచక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులు కోఆప్షన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా దుద్దిల్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి వేడుకలు..




**జమ్మికుంట, ఏప్రిల్ 13 (జనం సాక్షి):**

మంథని మాజీ శాసనసభ్యులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ పతి స్వర్గీయ దుదిల్ల శ్రీపాదరావు 27వ వర్ధంతి కార్యక్రమాన్ని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి శాసనసభ స్పీకర్ గా ఈ ప్రాంత అభివృద్ధి కొరకై ఆయన ఎంతో కృషి చేశారని తెలిపారు.శ్రీపాద రావు ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని, వారు శాసనసభ కే వన్నె తెచ్చినటువంటి వ్యక్తి అని, ఆయన ఎంతో మందికి దిక్సూచిగా ఉన్నటువంటి వ్యక్తి అని చెప్పక తప్పద న్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, కౌన్సిలర్ లు మాచర్ల రాజు, యాట్ల సునీత, అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సలీం,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సజ్జు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గని శ్రీనివాస్, సలీం పాషా పాత ప్రసాద్, చిన్నింటి నాగేంద్ర, ఆడెపు కిరణ్, చెంచాలశ్రీనివాస్,రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

### - జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద



పెద్దపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) : జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో పదో తరగతి సాంఘిక శాస్త్రం పరీక్షలు జరిగాయని,ఈ పరీక్షకు (7495) మంది హాజరు కావాల్సి ఉండగా, (7485) మంది హాజరు కాగా,(10) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

**ఆర్మూర్, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో ఆర్మూర్ కేజీబీవీ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీలో పి.నందిని 1000 మార్కులకు 980, బైపీసీలో ఎస్.అనుష్క 1000 మార్కులకు 964 మార్కులు సాధించగా,10 మంది విద్యార్థులకు 900 పైన మార్కులు రావడం జరిగింది. అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీలో సిహెచ్.సంజన 470 మార్కులకు గాను 445, బైపీసీలో ఎన్.గౌరీ 440 మార్కులకు 425 మార్కులు సాధించగా,17 మంది విద్యార్థినిలు 400 పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను,పిజి సిఆర్టిలను కేజీబీవీ ప్రత్యేక అధికారిని వి.గంగామణి అభినందించారు.



## మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం

## ముత్తారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**ముత్తారం ఏప్రిల్ 13(జనంసాక్షి )**

నేటి సమాజం కోసం ఎన్నో సంఘసంస్కరణల చేపట్టి దేశ అభివృద్ధికి తోడ్పడు అందించిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని ముత్తారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ద కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఓడేడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల వారి కొరకు అనేక సంస్కరణలు చేపట్టి వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల సేవలు మరువలేనివి అన్నారు.విద్య అందరి హక్కు అని వెనుకబడిన వారికి విద్యను అందించడం లక్ష్యంగా మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన కృషి మరవలేనిదని అన్నారు సామాన్యులందరికీ రాజ్యాంగ పలాలు అందాలని ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించాడని ఆయన ఆశలను నేటి యువత కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి మాజీ వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు మాజీ సర్పంచులు బహుజన సంఘం నాయకులు పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ పై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు గ్రామ సభ పెట్టండి

- ❍ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రదేశంలో ఉన్న ఐలోని దేవాలయం లో పట్నాలు కార్యక్రమం లో అందరూ పాల్గొనాలి
- ❍ డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించం
- ❍ అఖిలపక్షంతో భారీ ఆందోళనలు చేపడతాం
- ❍ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి




**హుజురాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** హుజురాబాద్ పట్టణంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరాహార దీక్ష 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్షలో హుజురాబాద్ క్లబ్ సభ్యులు పాల్గొనగా, వారికి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజలు 22 రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ కోసం సుమారు 500 ఎకరాల భూమి సేకరించినట్లు సమాచారం ఉందని, వెంటనే ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సుడా చైర్మన్ హుజురాబాద్ ప్రజలు డంపింగ్ యార్డ్ కావాలని కోరుకుంటు న్నారని చెబుతున్నారని, నిజంగా ప్రజలు కోరుకుంటున్నారో లేదో తెలుసుకోవాలంటే గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయం తెలుసుకోవాలని అన్నారు. గ్రామ సభలో ప్రజలే వాస్తవ పరిస్థితిని వెల్లడిస్తారని, ప్రజలే మీకు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే జేఏసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ వల్ల 9 మండలాల ప్రజల ఆరోగ్యం, పర్యావరణంపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంటూ, ఆ మండలాల ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. అఖిలపక్షం ఏర్పాటు అనంతరం లక్ష మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని, ఈ ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ తొలగించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. మా ప్రభుత్వం లేదా మా పాలక వర్గం ఉన్నప్పుడు ఈ ప్రతిపాదనకు అంగీకరించి సంతకం చేసినట్టు నిరూపిస్తే దేనికి ఇన సిద్ధం అని సవాల్ విసిరారు. లేనిపక్షంలో తమ పై ఆరోపణలు చేస్తున్న వారు తమ పదవులకు రాజీనామా చేసి హుజురాబాద్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఈ నెల 19న డంపింగ్ యార్డ్ ప్రాంతంలో నిర్వహించనున్న మల్లన్న పట్నాలు కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## రోడ్డు భద్రత అందరి బాధ్యత:ఎస్సై గణేష్ వాహనదారులతో ప్రతిజ్ఞ..

ముస్తాబాద్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)
రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా భద్రత చర్యలు తీసుకోవాలని ఎస్సై గణేష్ అన్నారు. పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులందరూ భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, నిదానంగా ప్రయాణించడం, రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు. ప్రమాద రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎస్సై కోరారు ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆఫీసుకు వచ్చిన వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ రాజ్యమే ఇల్లులేనివారికి ఇందిరమ్మ ఇండ్ల అండ

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**
ఇది ముమ్మటికి ఇందిరమ్మ రాజ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం అనాడు దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు దేశంలోనే మొట్టమొదటగా ప్రవేశపెట్టి ఇందిరమ్మ ఇండ్లు కట్టించడం జరిగిందని మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకుర్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ, నారాయణపూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాలలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేర బేగం సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హాయంలో మళ్లి ప్రారంభించి ఉమ్మడి రాష్ట్రాలలో ఎంతో మందికి ఇండ్లు కట్టించడం జరిగిందన్నారు. ఆ బాటలోనే మళ్లి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించి ఇండ్లు లేనివారికి అండగా ఉండడం జరుగుతుందన్నారు. అనంతరం ఎల్లారెడ్డిపేట గ్రామపంచాతీలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూతనంగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సిఐ వెంకటేష్‌ను నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎనగందుల నర్సింలు, ఉపసర్పంచ్ బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు ప్రవీణ్, బాబు, అంజలి, ఎంపిడివో సత్తయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, ఏఎంసి వైస్ చైర్మన్ రాంరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు, గ్రామ ఉపసర్పంచ్‌లు, వివిధ పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత హక్కుల పోరాట సమితి పోస్టర్ ఆవిష్కరణ



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 13 (జనంసాక్షి)** కమాన్‌పూర్ మండలంలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం గోడపత్రిక విడుదల చేశారు. ఈ నెల 17, 18 తేదీలలో వరంగల్ జిల్లాలో జరుగు రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందుకూరి రాజరత్నం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అణగారిన వర్గాలకు ఏ ప్రభుత్వం వచ్చినా న్యాయం జరగడం లేదని, కేంద్ర ప్రభుత్వంలో బిజెపి మూడు సార్లు వచ్చినగాని దళితుల మీద దాడులు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. వారికి రావలసిన హక్కులు మాత్రం ఏ ఒక్కటి కూడా అమలైన దాఖలు లేవని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వంలో కూడా దళితులకు న్యాయం కావడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. దళిత బంధువు అని చెప్పి అది కూడా ఎవరికి వచ్చిన దాఖలలు లేవని, అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కూడా దళితులకు సబ్ ప్లాన్ అమలు చేయడం లేదని, దళితులకు రావలసినటువంటి హక్కులను కొల్లగొట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా దళితులందరూ ఏకమై ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ రాష్ట్ర రెండో మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. దళితులందరూ హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో కొక్కుల రాజకుమార్, కొంకటి రాజయ్య, రామునాయక్, అనిల్, పద్మ, శారద, లక్ష్మి, విజయ, నీలిమ, భాగ్యమ్మ, తిరుమల, కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ శ్రీపాదరావు ఆశయాలను కొనసాగిస్తాం కాలని పట్టణ కాంగ్రెస్ కార్పోరేటర్స్




**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 13 (జనంసాక్షి) :**
స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు ఆశయాలను కొనస్తామని పట్టణ కాంగ్రెస్ కార్పోరేటర్స్ పేర్కొన్నారు. సోమవారం శ్రీపాద విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభను గొప్పగా నిర్వహించడంలో తనదైన పాత్ర పోషించిన శ్రీపాదరావు మన మధ్యలో లేకపోవడం బాధకరమన్నారు. మారుమూల ప్రాంతంలో మంథని నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత శ్రీపాదరావుదేనని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ వర్ధంతి సందర్భంగా నిరుపేద మహిళలలకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్స్ బీ. శంకర్‌నాయక్, అనుము స్వరూప రాములు, దేవనపల్లి చక్రపాణి, మారెల్లి సుశీలారాజిరెడ్డి, దామోదర్‌రావు, కాంగ్రెస్ దాని అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేసిన వైకే యువకులు

యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 13 (జనంసాక్షి) : ప్రతిమ ఆసుపత్రి కరీంనగర్‌లో రాజేశ్ అనే 30 సంవత్సరాల యువకుడు కాలు విరిగి చికిత్స పొందుతు అతనికి ఎ-పాజిటివ్ రక్తం అవసరం కాగా వైకే ఫౌండేషన్ సంప్రదించగా అదే ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు గూడా వినయ్ కుమార్ రక్త దానం చేసి ఆదుకున్నారు.. అలాగే గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తహీనతతో బాధపడుతున్న రాజాభాయి అనే 85 ఏళ్ల వృద్ధునికి ముద్దసాని రాజకుమార్ ఎ-పాజిటివ్ రక్తం ఇచ్చి ఆదుకున్నారు. రక్తదానం చేసిన యువకులను ఫౌండేషన్ వ్యవస్థాపకులు కండెం సురేష్, గౌరవ అధ్యక్షులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి, అరిగెల వెంకటేశ్, రవీందర్, సాయికిషోర్ ఫౌండేషన్ సభ్యులు అభినందించారు.



## చేపవలలు అందజేత



**కోనరావుపేట (జనంసాక్షి):**
కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామం ముదిరాజ్ సంఘానికి మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ ఆధ్వర్యంలో చేపల వలలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వాతి, కుమ్మరి దిలీప్ కుమార్,బొల్లం శ్రీనివాస, మాట్ల అశోక్, జిన్నా రవి,ఇండ్ల సత్తయ్య, శంకరయ్య, బాబు,రాజమల్లేశం, రామచంద్రం, భాస్కర్,అనోక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు శ్రీకుమార్‌కు ధన్యవాదములు తెలిపారు.

# తహసీల్దార్ లేక సేవల్లో జాప్యం.. ఇబ్బందుల్లో ప్రజలు..

**- రామగుండంలో తహసీల్దార్ ను నియమించలేని అధికారులు..**

**- ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఆందోళన..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకర్గంలో రామగుండం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గత కొన్ని రోజుల నుండి లేకపోవడంతొ స్థానిక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నరని జిల్లా కలెక్టర్ కు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఏఐటియుసి కాంట్రాక్ట్ సంఘం అధ్యక్షులు ఎం.ఏ గౌస్ సోమవారం ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ రామగుండం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లేక ఇంకా ఇతర సిబ్బంది లీవులు పెట్టుకొని పోవడంవల్ల ప్రజలకు అందవల్సిన వివిధ రకాల సేవలు పూర్తిగా స్తంభించిపోయినాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సుమారు రెండు లక్షల పైగా జనాభా కలిగి ఉన్నందున విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, మహిళలు మరియు వారి కుటుంభ సభ్యులకు వివిధ రకాల కులం, నివాసం, ఆధాయం, ఓబిసి లాంటి ధ్రువీకరణ పత్రాలు అవసరం ఉన్నపటికీ వాటిని జరిచేసి సంతకాలు చేసే వారు లేక ముక్యంగా విద్యార్థుల జీవితాలను అంధకారంలో నెట్టిసిన పాలకులను, అధికారులను ఏమి చేయాలని వారు ప్రశ్నించారు.అలాగే యువత వివిధ ఉద్యోగాల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన (ఓ టి ఆర్) లో కులంకు సంబందించినది గ్రూప్ ఎడిట్ చేసుకోవాలని టీజీ ఎస్పీ ఎస్ఎస్సి ఏప్రిల్ 10వ తేదివరకు తేది వరకు పొడగించిందని దానికి కోసం యువత కులం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటే తహసీల్దార్ లేక పోవడంతో అవి జారిచేయక సుమారు రెండు వేల మంది యువత ఈ ప్రాంతంలో (ఓటిఆర్) వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోలేక పోయారని, దాని వాళ్ళ యువత భవిష్యత్ నాశనం చేసిన పాలకులు పాపం ఉరికెపోదని వారు మండిపడ్డారు. తహసీల్దార్ లేక అర్ ఐ లు ఉండి లీవు లు పెట్టుకొని మరియు నాయబ్ తహసీల్దార్ డిప్యుటీషన్ చేసుకొని వెళ్లిపోవడంలో ఆంతర్యం ఏమిటని అధికారులు ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో పని చేయాలంటే ఇక్కడి నియంత అయిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా ప్రవర్తించడం వల్లే అధికారులు రావాలంటేనే జంకుతున్నారని ఆరోపించారు. పాలకులు చేయబట్టి విద్యార్థులు యువకులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ముఖ్యంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వ్యవసాయ భూములు క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాధాబైనామలకు సంబంధించి క్లియరెన్స్ కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చూడాలని ఒక వైపు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే తహసీల్దార్ కార్యాలయంలో ఎవరు చూస్తారని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఎంత మంది అర్హులైన వారు రేషన్ కార్డులు ధరఖాస్తులు చేసుకున్నారని అలాగే రేషన్ కార్డులో పేరు కొత్తగా పేరునమోదు, తోగించుట సంబంధించి వాటిని కూడా పెండింగ్ లో ఉన్నాయని అవి కాకుండా షాదీ ముభారక్, కళ్యాణ లక్ష్మి పథకాలు కూడా కూడ పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని అగ్రహం వ్యక్తం చేసారు. ఇక ఇప్పటికైన ఇక్కడి ప్రజాప్రతినిధులు తమతీరు మార్చుకొని ప్రజలకు అనుకూలంగా ఉండే అధికారులను యుద్ధ ప్రతి నియమించాలి కని ప్రజాప్రాతిపదిక అధికారులను నియమించాలని, అలాకాకుండా ప్రజాప్రతినిధులకు అనుకూలంగా ఉండే అధికారులను నియమించుకొని వారి మాట వినకుంటే అప్పటికప్పడు బదిలి చేయడం అలవాటు అయిపోయిందని ఇలాంటి పద్ధతులు మానుకోవాలని హితువు పలికారు.

### ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రత

# నియమాలను పాటించాలి

## ఎస్సై మోతిరామ్ నాయక్

**రుద్రంగి ఏప్రిల్ 13 (జనం సాక్షి)**
రుద్రంగి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగ రోడ్డు భద్రతపై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు.సర్పంచ్ గండి నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సై మోతిరాం నాయక్, ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి లు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల నివారణపై కీలక సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి. ఫోర్ వీలర్ వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి పెట్టుకోవాలని వాహనదారులకు సూచించారు.స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలి. మితిమీరిన వేగం ప్రమాదాలకు దారితీస్తుందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ముందు ఉపాధి కూలీల ధర్నా

**ఫీల్డ్ అసిస్టెంట్ తోనే ఉపాధి హామీ పనులు నిర్వహించాలి**



**ముత్తారం ఏప్రిల్ 13(జనంసాక్షి)**
ముత్తారం ఉపాధి హామీ పనులను మేటు తో కాకుండా ఫీల్డ్ అసిస్టెంట్ తో నిర్వహించాలని నిరసన వ్యక్తం చేస్తూ మండలంలోని పోతారం ఉపాధి హామీ కూలీలు ఎంపీడీవో కార్యాలయం ముందు తమ నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ పోతారం గ్రామంలో మేటు ద్వారా వందరోజుల ఉపాధి హామీ పని నిర్వహణ వద్దని,ఫీల్డ్ అసిస్టెంట్ తో నిర్వహించాలని అన్నారు గతంలో మేట్ ల ద్వారా ఉపాధి హామీ పని నిర్వహిస్తే ఎన్నో అవకతవకలు జరిగాయని ఎప్పుడు అలాంటి తప్పులు జరగకుండా ఉండాలంటే ఫీల్డ్ అసిస్టెంట్ తోనే గ్రామంలో ఉపాధి హామీ పని నిర్వహించాలని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించకుంటే సోమవారం రోజున ముత్తారం మండల కేంద్రంలో జరిగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటనను సైతం అడ్డుకుంటామని హెచ్చరించారు.సంబంధిత అధికారులు స్పందించి పోతారం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ తోనే ఉపాధి హామీ పనులు జరిగేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# మాజీ స్పీకర్ శ్రీపాద రావు వర్ధంతి

**ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు**

**సుడా చైర్మన్ ఆధ్వర్యంలో అన్నదానం**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనంసాక్షి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని బస్టాండ్ కూడలి వద్ద శ్రీపాదరావు వేడుకలను ఘనంగా నిర్వహించారు.మొదట డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై మాజీ ఎమ్మెల్యేలు కటకం మృత్యుంజయం, ఆరేపల్లి మోహన్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఇతర ముఖ్య నేతలతో కలిసి శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం బస్టాండ్ కూడలి వద్ద కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నేతలు హాజరై శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించి నారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కటకం మృత్యుంజయం మాట్లాడుతూ... అజాతశత్రువు ప్రజలు మెచ్చిన నేత శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వారు శాసనసభ స్పికర్ గా రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన నేతగా, ప్రజా ప్రతినిధిగా మారుమూల గ్రామం తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతోమంది అభిమానులను సంపాదించుకొని రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న శ్రీపాదరావు స్వర్గస్తులవడం దురదృష్టకరం అన్నారు.ఈ సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ కరీంనగర్ పట్టణంలో పేదల కోసం అన్నదానం కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ,మల్లికార్జున రాజేందర్, ఎండి తాజ్, కర్ర రాజశేఖర్, బానోతు శ్రావణ్ నాయక్, వరాల నరసింగం, పడుశెట్టి భూమయ్య, వేల్పుల వెంకటేష్, ఆకుల నరసయ్య, గుమ్మడి రాజకుమార్, పర్వత మల్లేశం, చాడ గొండ బుచ్చి రెడ్డి, సరిల్లా ప్రసాద్,కామ్రెడ్డి రాంరెడ్డి, చర్ల పద్మ, మునిగంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం

- పైరవీలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం..
- లంబాడిపల్లెలో గృహప్రవేశం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..
- గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి

**చిగురుమామిడిఏప్రిల్ 13(జనంసాక్షి):**
పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని,అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లే గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు చామంతుల లచ్చవ్వ గృహప్రవేశం కార్యక్రమంలో చైర్మన్ తిరుపతిరెడ్డి,సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో పార్టీలకు అతీతంగా ఎలాంటి పైరవీలకు తావు లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తిస్తున్నట్లు చెప్పారు.ఇందిరమ్మ లబ్ధిదారులు యుద్ధ ప్రాతిపదికన తమ ఇండ్లను పూర్తిచేసుకుని ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అర్హులైన పేదలకు రెండో విడతలో మరిన్ని ఇండ్లు మంజూరు చేస్తామని,పేదలు ఎవరు ఆధర్యపడ వద్దని తిరుపతిరెడ్డి హామీ ఇచ్చారు.గృహప్రవేశం చేసిన లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు సర్పంచ్ సంపత్ రెడ్డి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ పథకాల అమలుతీరులో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఇందిరమ్మ లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,వార్డు సభ్యులు జెట్టి సంపత్,జీల స్రవంతి,నాగెల్లి కళావతి, చందపోయిన శ్రీలత,మంద లచ్చయ్య,గ్రామస్తులు కర్ర అశోక్ రెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి,అనుమడ్ల రాజిరెడ్డి,కాటం సంజీవరెడ్డి, నందికొండ మల్లారెడ్డి, నక్క పెద్ద ఓదెలు, కయ్యం లక్ష్మయ్య,చిమ్మని నాగరాజు, చందబోయిన పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల కాళ్లు మొక్కాలా.. పోచారం సంచలన వ్యాఖ్యలు

## నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్ధాపూర్ జలాశయం వద్ద వ్యాఖ్యలు

బాన్సువాడ ఏప్రిల్ 13 ( జనం సాక్షి)



బాన్సువాడ: నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సిద్ధాపూర్ జలాశయం వద్ద ఆదివారం రాత్రి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. మంత్రులపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మంత్రులు ఫోన్ ఎత్తడం లేదు. పెండింగ్ బిల్లుల విషయమై మంత్రులకు ఫోన్ చేస్తే స్పందన రావడం లేదని పోచారం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సలహాదారుగా, సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న తన ఫోన్ కాల్‌కే స్పందన లేకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందన రాలేదని తెలిపారు."సీనియర్ ఎమ్మెల్యే అయిన నా ఫోన్ కూడా ఎత్తడం లేదు.. ఇక మంత్రుల కాళ్లు మొక్కాలా?" అని ప్రశ్నించారు. బిల్లులు రాక అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని చెప్పారు.కాంట్రాక్టర్లు పనులు వదిలి వెళ్లిపోతున్నారు. బిల్లులు అందక కాంట్రాక్టర్లు పనులు వదిలి వెళ్లి పోతు న్నారని పోచారం తెలిపారు. అయినప్పటికీ వారిని ఒప్పిస్తూ పనులు కొనసాగిస్తున్నా మని చెప్పారు.తాను మంత్రిగా ఉన్నప్పుడు ఎవరైనా ఫోన్ చేస్తే అర్ధరాత్రి అయినా స్పందించేవాడినని, కానీ ఇప్పుడు మంత్రులు స్పందించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంత్రులను సంప్రదిస్తున్నామే కానీ, అలాంటి సందర్భాల్లో కూడా స్పందన లేకపోతే ప్రజాప్రతినిధుల పాత్ర ఏమిటని ప్రశ్నించారు.




# ఘనంగాఎస్ఆర్ఆర్ కళాశాలలో ఆడియూ ఫీస్టాతో కామర్స్ విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 13 ( జనం సాక్షి )

కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో మూడో సంవత్సరం విద్యార్థులకు ఆడియూ ఫీస్టా పేరుతో నిర్వహించిన వీడ్కోలు సంబరాలు ఘనంగా జరిగాయి. కామర్స్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉన్నత విద్య జేఏసీ చైర్మన్ డా. కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ తర్వాత కామర్స్ విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ప్రణాళిక, కృషి, పట్టుదలతో వాటిని సాధించాలని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉత్తమ ఉద్యోగాలను సాధించాలని కోరారు. అలాగే పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.కామర్స్ విభాగాధిపతి టి. రాజయ్య మాట్లాడుతూ ఇది అటనామస్ వ్యవస్థలో రెండో బ్యాచ్ అని, విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా పీజీ కోర్సులు చేసి మంచి అవకాశాలను పొందాలని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త డా. ఎం. మల్లారెడ్డి మాట్లాడుతూ బ్యాంకింగ్, భీమా, వాణిజ్య రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని సూచించారు.

అనంతరం విద్యార్థులు నృత్యాలు, పాటలు, స్కిట్స్, ర్యాంప్ వాక్‌లతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి. నితిన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జే. ఉమారాణి, ఐక్యూఏసీ సమన్వయకర్త హర్ జ్యోత్ కౌర్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. ఎం. శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల వైపు అడుగులు..

## బీర్కూర్‌లో ఉపాధ్యాయుల బడిబాట ప్రచారం

బాన్సువాడ ఏప్రిల్ 13 ( జనంసాక్షి)

బాన్సువాడ: ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలనే లక్ష్యంతో బీర్కూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం వినూత్నంగా బడిబాట కార్యక్రమం నిర్వహించారు. "ప్రభుత్వ బడులు ముద్దు ప్రైవేటు బడులు వద్దు" అనే నినాదంతో ఉపాధ్యాయుల బృందం ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న మెరుగైన మౌలిక వసతులు, పౌష్టికాహారం, అల్పాహారం, సాయంత్రం స్నాక్స్ వంటి సదుపాయాలను వివరించారు. అలాగే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతున్నదని తెలియజేస్తూ బీర్కూర్ ఉన్నత పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు. బడిమానేసిన పిల్లలను గుర్తించి, కొత్త విద్యా సంవత్సరంలో తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు తల్లిదండ్రులను ఒప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా విధానాలు, మనబడి కార్యక్రమంపై ఫ్లెక్సీల ద్వారా వివరాలు అందించారు.

ఈ బడిబాట కార్యక్రమానికి బీర్కూర్ ప్రాంతంలో తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించింది. గ్రామాల్లో ప్రతి ఐదేళ్ల పిల్లవాడిని పాఠశాలలో చేర్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

## ప్రజా రవాణాకు జీవితాంతం అంకితం..

# ఆర్టీసీ డ్రైవర్ వంగ యాదగిరి గౌడ్ కన్నుమూత

బాన్సువాడ ఏప్రిల్ 13 (జనం సాక్షి)



బాన్సువాడ: నసురుల్లాబాద్ మండల కేంద్రానికి చెందిన వంగ యాదగిరి గౌడ్, ఆర్టీసీ సంస్థలో సుదీర్ఘకాలం సేవలందించిన నిబద్ధత గల డ్రైవర్‌గా గుర్తింపు పొందిన ఆయన ఆదివారం సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు.1975లో ఆర్టీసీ సంస్థలో డ్రైవర్‌గా విధుల్లో చేరిన వంగ యాదగిరి గౌడ్, 2007 వరకు నిరంతరంగా 32 సంవత్సరాలపాటు సేవలు అందించారు. తన విధి పట్ల అంకితభావం, క్రమశిక్షణ, ప్రయాణికుల భద్రత పట్ల అప్రమత్తతతో సహచరులు, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు.గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో ఆయన పాత్ర ప్రశంసనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఎండలు, వానలు లెక్కచేయకుండా కష్టనష్టాలను భరిస్తూ ప్రజా రవాణా సేవలో ఆయన చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని ఆర్టీసీ వర్గాలు తెలిపాయి. పదవీ విరమణ అనంతరం కూడా సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అందరితో సత్సంబంధాలు కొనసాగించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల స్థానికులు, ఆర్టీసీ సిబ్బంది తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించారు.

# చలివేంద్రం ఏర్పాటు

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)




సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం ముందు సిటీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి జిందం కళ చక్రపాణి, డిఎస్పి నాగేంద్రాచారి లు సంయుక్తంగా ప్రారంభించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ.సిటీ క్లబ్ సిరిసిల్ల వారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు బాటసారులకు ఉపయోగపడేలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సిటీ క్లబ్ చైర్మన్ ఆడెపు రవీందర్, అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ముందస్తు అంబేద్కర్ జయంతి వేడుకలు

## ఎంపిపిఎస్ దుమాల

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావికాడి రామచంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన సమాజానికి చేసిన సేవలపై ప్రసంగాలు చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ముఖ్యంగా విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, మౌలనా, సతీష్, విమల, సుష్మిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు చూపిన మార్గంలో నడువాలి..

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

గోదావరిఖని, జనంసాక్షి :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా సోమవారం మంథని పట్టణ కేంద్రంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.శ్రీపాద కాలనీలో ఏర్పాటు చేసిన దుద్దిళ్ల శ్రీపాద రావు నూతన విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావుతో కలిసి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన ప్రజాసేవలను స్మరించుకుంటూ, శ్రీపాద రావు చూపిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మండేపల్లిలో అక్రమ మట్టి రవాణాకు అనుమతులు లేవు

**◆ఒక వర్గానికి చెందిన వారిని రెచ్చగొట్టి ధర్నా చేయించిన ఓ ప్రజా ప్రతినిధి**

**◆అనుమతులు లేనిది ఇసుక,మట్టి రవాణా చేపట్టవద్దు..**

**◆తహసిల్దార్ కె. విజయ్ ప్రకాష్ రావు..**



**తంగళ్ళపల్లి ఏప్రిల్ 13 (జనంసాక్షి).**
తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తున్న వారిపై వచ్చిన వార్త కథనాలను కొందరు వ్యక్తులు పనిగట్టుకొని గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేపట్టారు. అలాగే వీరిని ప్రోత్సహిస్తూ వెనక నుండి నడిపిస్తున్న ఓ ప్రజా ప్రతినిధి అవడం విశేషం. ఆ పార్టీ నాయకునికి ప్రెస్ క్లబ్ కు గతంలో ఉన్న కొన్ని ఉద్దేశపూర్వక గొడవల కారణంగా ఇలాంటి అసత్య ఆరోపణలకు తెరలేపాడు. అక్రమ మట్టి రవాణా విషయంపై శనివారం రోజున తహసిల్దార్ కే.విజయ ప్రకాష్ రావును చరవాణి ద్వారా వివరణ కోరగా ఎలాంటి అనుమతులు లేవని వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీంతో మట్టి రవాణా చేసే ప్రదేశంలోకి సంబంధిత అధికారులు వెళ్లి అక్రమ మట్టి రవాణాను అడ్డుకున్నారు. గత రెండు రోజుల నుండి ప్రభుత్వ కార్యాలయాలు తెరిచి ఉండకపోవడంతో నోటికి వచ్చినట్లుగా ఇష్టానుసారంగా కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో వార్త కథనాల రూపంలో ప్రచురించి ఒక వర్గానికి చెందిన వ్యక్తులను స్థానిక ప్రజాప్రతినిధి రెచ్చగొట్టడంతో ధర్నాకు దిగారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వారికి సర్ది చెప్పడంతో ధర్నా విరమించారు.

**అక్రమ మట్టి రవాణాకు అనుమతులు లేవు.. తహసిల్దార్ కె. విజయ్ ప్రకాష్ రావు**



మండపల్లి గ్రామంలో అక్రమ ఇసుక రవాణాపై సోమవారం రోజున స్థానిక తాసిల్దార్ కే. విజయ ప్రకాష్ రావు ను ముఖాముఖిగా పత్రిక విలేకరులు వివరణ కోరగా మండలంలో ఎలాంటి ఇసుక,మట్టి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు అవసర నిమిత్తం తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. మండలంలో ఎంతటి వారైనా అక్రమ ఇసుక, మట్టి రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అలాగే శనివారం రోజున జరిగిన అక్రమ మట్టి రవాణాపై కూడా ఆయన స్పందిస్తూ అక్రమ మట్టి రవాణాకు ఎలాంటి అనుమతులు లేవని క్లుప్తంగా వివరించారు. సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాలను చేసిన వారిపై, సంబంధిత అధికారులను, ప్రజలను,తప్పు తోవ పట్టించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## రానాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ కే కేటాయించాలి

**ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్, గ్రామస్తులు**

**మంథని, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా మంథని నియోజక వర్గం పరిధిలోని రాణపూర్ గ్రామ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గతంలో మాదిరిగానే కన్నాల పిఏసిఎస్ వారికే కేటాయించాలని కోరుతూ రానాపూర్ సర్పంచ్ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్, ఉపసర్పంచ్ దుర్శెట్టి నాగమణి మరిన్ , వార్డు సభ్యులు ఎరుకలో సాగర్ రైతులు కలసి సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ దాసరి వేణు కు వినతి పత్రం సమర్పించారు. ప్రైవేట్ సంస్థల చేతికి వడ్ల కొనుగోలు సెంటర్ బాధ్యతలు అప్పగిస్తే అవకతవకలు జరిగి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంలో తప్పకుండా న్యాయం చేస్తానని అడిషనల్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## చట్టసభలో 33 శాతం మహిళల రిజర్వేషన్ బిల్లు హర్షణీయం

**బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
చట్టసభలో 33 శాతం మహిళల రిజర్వేషన్ ఒక అత్యంత అవసరమైన.. సముచితమైన నిర్ణయమని బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య తెలిపారు. దేశంలో మహిళలు జనాభాలో సగానికి పైగా ఉన్నప్పటికీ, రాజకీయాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉందని ఆమె పేర్కొన్నారు.ఈ అసమానతను సరిచేయడానికి 33% రిజర్వేషన్ ఒక కీలక అడుగు అని తెలిపారు.మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా సమాజ నిర్మాణంలో, ఆర్థిక అభివృద్ధిలో, నిర్ణయాలు తీసుకోవడంలో సమాన పాత్ర పోషించగలరనీ లావణ్య పేర్కొన్నారు. పార్లమెంట్‌లో వారికి సరైన స్థానం కల్పిస్తే, మహిళల సమస్యలు మరింత సమర్థంగా పరిష్కారం పొందుతారన్నారు.మెరుగైన పాలన అందించే దిశగా అడుగులు వేస్తారు అని బీజేపీ మహిళా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కొనియాడారు. ఈ బిల్ చట్ట సభల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 13,14,15 తేదీలలో బిల్ ప్రవేశ పెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళలు అందరూ దేశ ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనేక సంవత్సరాల నుంచి ఏ రాజకీయ పార్టీ తీసుకొని నిర్ణయం బీజేపీ తీసుకోవడం గర్వంగా వుంది అని తెలిపారు.అదే విధంగా బీజేపీ రాష్ట్ర పార్టీ సూచనల మేరకు రాబోయే రిజర్వేషన్ బిల్ ప్రోగ్రామ్స్ లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ నిధులతో సిసి రోడ్డు ప్రారంభోత్సవం..



**గంభీరావుపేట ఏప్రిల్ 13 (జనంసాక్షి);**
పొన్నాల పల్లి గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బిజెపి మండల అధ్యక్షులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ సహకారంతో ఈజీఎస్ నిధుల ద్వారా పొన్నాలపల్లి గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల కేటాయించగా పనులు పూర్తి కావడంతో సోమవారం రోజు ప్రారంభించారు సర్పంచ్ పొన్నాల మహేష్ మాట్లాడుతూ సంజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ పొన్నాల పల్లె గ్రామ అభివృద్ధి నిధులు కేటాయించుటకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న సంజయ్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు భవిష్య వాణి సుజాత బిక్షపతి ప్రొఫెసర్ కనకరాజు నాయకులు దేవరాజు దేవేందర్ యాదవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## దాహం తీర్చే.. చలివేంద్రం కూల్చివేత..!

**రామగిరి, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ప్రయాణికుల దాహం తీర్చేందుకు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య సేవాభావంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేవలం ఒక రోజే నిలిచింది. ప్రజల అవసరాన్ని గుర్తించి నిర్మించిన ఈ నీటి కేంద్రాన్ని గుర్తు తెలియని దుండగులు మరుసటి రోజే కూల్చివేయడం స్థానికంగా తీవ్ర ఆనవాయితీగా వస్తుంది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ఘటన వెనుక ఉన్న కారణాలు, బాధ్యుల గుర్తింపునకు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై స్పందించిన రామగిరి లావణ్య తీవ్రంగా ఖండిస్తూ,"ఎవరితో అయినా వ్యక్తిగత విభేదాలు ఉంటే మనం మనం చూసుకోవాలి.. కానీ దాహం తీర్చే చలివేంద్రం మీద ప్రతాపం చూపడం బాధాకరం. కాలమే దీనికి సమాధానం చెబుతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. దుండగుల చర్యలతో వెనక్కి తగ్గబోమని స్పష్టం చేసిన లావణ్య,"త్వరలోనే మళ్లీ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం. ప్రజల సేవ ఎప్పటికీ ఆగదు" అని ప్రకటించారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్..!

**- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్**

**- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ**



**మంథని, ( జనంసాక్షి ) :**
అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణం పద్మశాలి వీధిలోని నరేడ్ల శేఖర్ ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో నరెడ్ల శేఖర్ మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. సోమవారం శేఖర్ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

## సిరికొండ మండలంలో పలు గ్రామలలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**సిరికొండ ఏప్రిల్ 13 (జనంసాక్షి).**
సిరికొండ మండలం లో చిన్నవాల్గొట్, పెద్ద వాల్గొట్, పోతునూర్, న్యావనంది గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, దళారులని నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఇట్టి కార్యక్రమం లో ఏపీఎం సువర్ణ, మండల అధ్యక్షులు మండల నాయకులు,ఆయా గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు మరియు మహిళా సంఘ అం లు మహిళలు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ ఏటీఎంలు

**ముస్తాబాద్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)**
ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షల కోసం గంటల తరబడి నిరీక్షించే అవస్థలకు రిపోర్టుల కోసం రోజుల తరబడి ఎదురు చూసే ఇబ్బందులకు ముగింపు పలికేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధ మైంది, పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు ,సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో హెల్త్ ఏటీఎంలను ప్రవేశ పెట్టాలని నిర్ణయం తీసు కుంది. ఈ అత్యాధునిక పరికరాలు కేవలం నిమి షాల వ్యవధిలోనే 130 రకాల టెస్టులు ఆటో మేటిక్‌గా నిర్వహిస్తాయి. అనంతరం వాట్సప్‌కు లేదా ఎస్ఎంఎస్ రూపంలో మొబైల్‌కు టెస్టుల రిపో ర్టులు వచ్చేస్తాయి. ప్రస్తు తం ప్రభుత్వ ఆస్పత్రుల్లో మాన్యువల్ విధానంలో టెస్టులు చేయాలంటే గంటల కొద్ది సమయం పడుతుంది.దీంతో రోగుల వెయిట్ చేయాల్సి వస్తుంది. దీని వల్ల రోగ నిర్ధారణకు ఎక్కు వ సమయం పడుతుంది. దీనిని తగ్గించి రోగులకు సత్వర చికిత్స అందించేం దుకు ప్రభుత్వం సాంకేతిక తతో కూడిన హెల్త్ ఏటీ ఎంలను తీసుకొచ్చింది. మొదటగా కింగ్ కోఠి, మలక్ పేట ప్రభుత్వ ఆస్పత్రుల్లో పైలట్ ప్రాజెక్ట్ విధానంతో ఈ హెల్త్ ఏటీఎంలను ప్రభుత్వం ప్రారంభించింది.వీటి ద్వారా వచ్చే ఫలితాల ను టీ డయాగ్నోస్టిక్ కేంద్రా ల్లో కూడా పరీక్షించారు. దీంతో హెల్త్ ఏటీఎంల ద్వారా వచ్చిన రిజల్ట్స్.. టీ డయాగ్నోస్టిక్ సెంటర్లలో వచ్చిన ఫలితాలు ఒకేలా ఉన్నాయి. ఇక ప్రైవేట్ ల్యాబుల్లో కూడా వీటిని పరిశీలించారు. అన్నిచోట్ల ఒకేలా ఫలితాలు వచ్చాయి. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అవ్వడం తో రోగుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రభుత్వ ఆస్పత్రుల్లో వీటిని ఏర్పాటు చేసేందుకు వైద్యఆరోగ్యశాఖ సిద్దమవుతోంది.దీంతో వేలల్లో ఖర్చు అయ్యే టెస్టులు ఉచితంగా పొందటమే కాకుండా వేగం గా సేవలు పొందవచ్చు. డిజిటల్ రూపంలో టెస్టులు ఈసీజీ, బీపీ, బాడీ మాస్ ఇండెక్స్, ఆక్సిజన్ లెవల్స్, బాడీ టెంపరేచర్, గ్లూకోజ్, హిమోగ్లోబిన్ లెవల్స్, లివర్, కిడ్నీ ఫంక్షన్, థైరాయిడ్, లిపిడ్ ప్రొఫైల్ వంటి టెస్టులు నిమిషాల్లో నే ఈ మెషీన్ల ద్వారా కంప్లీట్ అవుతాయి. ఇక గర్భిణులకు ఫీటల్ డాప్లర్ టెస్టులు, చర్మ వ్యాధులకు డెర్మాస్కోప్ వంటి ఫీచర్లు కూడా ఈ మెషీన్లలో ఉన్నాయి. ఈ మెషీన్ల ద్వారా వచ్చే రోగుల హెల్త్ రిపోర్టులను ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్‌తో అనుసంధాని స్తారు. దీంతో రోగికి సంబంధించి ప్రతీ రిపోర్ట్ డిజిటల్ రూపంలో వైద్యులకు అందుబాటులో ఉంటుంది.దీని వల్ల వైద్యులకు రోగుల హిస్టరీ అందుబాటులో ఉంటుంది. దీంతో వేగంగా ట్రీట్ మెంట్ చేయవచ్చు.కాగాఈయంత్రాలనుఉపయోగించుకునే లా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు కొంతమంది సిబ్బందిని అధికారులు అందుబాటు లో ఉంచనున్నారు. వీళ్లు రోగులకు సహాయం అందిస్తారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వీటిని ప్రవేశపెట్టనున్నారు.




# సురక్షిత ప్రయాణమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

**ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్**

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)**
వాహనదారులు భద్రత ప్రమాణాలను పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ వాహనదారులను కోరారు. సిరిసిల్లలో "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్య క్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ట్రాఫిక్ ఎస్,ఐ, ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. (అరైవ్-అలైవ్) సురక్షితంగా గమ్యానికి చేరండి,అనే నినాదంతో ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, ముఖ్య కూడళ్ళ నుండి ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్,ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెటు, సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.







# కరీంనగర్‌లో అరైవ్ అలైవ్ పై ఆర్టీసీ రవాణా పోలీసు శాఖల ఆధ్వర్యంలో ర్యాలీ

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 13 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంపై ఆర్టీసీ, రవాణా, పోలీసు శాఖల ఆధ్వర్యంలో కరీంనగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.డా బి.ఆర్. అంబేద్కర్ బస్ స్టేషన్ పరిధిలోని కరీంనగర్-1 డిపో నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ గీతాభవన్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో ఆర్టీసీ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు కలిసి ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రీజనల్ మేనేజర్ శ్రీ బి. రాజు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (టౌన్) వెంకటస్వామి, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కుమారి హరిత పాల్గొన్నారు. అలాగే డిప్యూటీ రీజనల్ మేనేజర్లు శ్రీ ఎస్. భూపతిరెడ్డి, శ్రీ పి. మల్లేశం, కరీంనగర్-1 డిపో మేనేజర్ ఐ. విజయమాధురి, కరీంనగర్-2 డిపో మేనేజర్ శ్రీ ఎం. శ్రీనివాస్, సూపర్వైజర్లు ఆర్. హిమబిందు, పి. విజయలక్ష్మి, తిరుపతి, రెండు డిపోల సిబ్బంది పాల్గొన్నారు.ర్యాలీ సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో అధికారులు ప్రజలకు రోడ్డు వినియోగ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో ప్రతి ఒక్కరు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు ప్రతిజ్ఞ చేయించారు.

# ఎండ తీవ్రత పై పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

నీడ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేం దుకు ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించ బడుతున్నాయని పేర్కొన్నారు. వడగాలుల ప్రభావాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించి సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన వస్తువులు తీసుకోకూడని పానీయాల క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, మధు మోహన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ



అధికారి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

**123 మందికి వైద్య పరీక్షలు..**




**జనం సాక్షి రాయికల్ :**
మండలంలోని భూపతిపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిమ వైద్యులు స్నేహ,గాయత్రి మొత్తం 123 మందికి కంటి పరీక్షలు నిర్వహించి,21 మందిని కరీంనగర్ నగునూరు ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు.రిఫర్ చేసిన వారికి మంగళవారం ఉచిత బస్సు సౌకర్యం కల్పించి,ప్రతిమ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన, మార్కెటింగ్ సిబ్బంది ప్రకాష్ రావు, శ్యామల, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి,మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,గ్రామీణ వైద్యులు జలంధర్,ప్రసాద్,వార్డు మెంబర్లు రాము,కొమురయ్య,శేఖర్,గంగారెడ్డి పాల్గొన్నారు.

# కస్తూర్బా కళాశాల విద్యార్థినుల ప్రతిభ

**కథలాపూర్, ఏప్రిల్ 13(జనంసాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో కంప్యూటర్ సైన్స్ ఒకేషనల్ విభాగంలో 100% ఉత్తీర్ణత సాధించారని స్పెషల్ ఆఫీసర్ వి.లావణ్య తెలిపారు. 500 మార్కులకు గాను డి.దీప 485, ఎల్. దీక్షిత 482, జి.సృజన 480 మార్కులతో మెరుగైన ఫలితాలను సాధించారు. వీరిని స్పెషల్ ఆఫీసర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# విద్యార్థులకు సన్మానం

**చొప్పదండి, ఏప్రిల్ 13 (జనం సాక్షి ):**
ఆదివారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన చొప్పదండి పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం కు సంబంధించిన విద్యార్థులను చొప్పదండి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పచ్చునూరు తిరుపతి, యువజన సంఘం అధ్యక్షుడు అనుమల సత్యం ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన మాజీ జిఖుఅ సభ్యులు ఇప్పనపల్లి సాంబయ్య , జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, మాజీ ఎజూజూ వల్లాల క్రిష్ణహరి లు మాట్లాడుతూ మంచి ర్యాంకులు సాదించిన పిల్లలు పద్మశాలి కులానికి మంచి పేరు తెచ్చిపెట్టారని, ఇలాగే అన్ని రంగాలలో ముందు ఉండి పట్టణ పద్మశాలి కుటుంబాలకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల జగన్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ ,గౌరవ అద్యక్షులు దండె రాజయ్య , సబ్ కమిటి చైర్మన్ ఎన్నం మునిందర్ ఉపాద్యక్షులు కొక్కుల కనుకయ్య,వెంకటేశం జాయింట్ సెక్రటరీ దూస రాము, కార్యవర్గ సభ్యులు మహేశుని మల్లేశం,దండె క్రిష్ణ జక్కని మల్లేశం,మంచికట్ల మల్లేశం, అనుమల్ల లక్ష్మిరాజం,,మంచికట్ల విఠల్, దూస లక్ష్మినర్సయ్య, ఉడుత శంకరయ్య, స్వర్గం శ్రీనివాస్ ఎలిగేటి ప్రసాద్, ఎలిగేటి క్రిష్ణహరి, వల్లాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- వాహనదారులు, ప్రజల భద్రతకు అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు అమలు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**కోనరావుపేట(జనంసాక్షి):** రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు భద్రంగా.. సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు పోలీసుల ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో సోమవారం అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు.ముందుగా అరైవ్.. అలైవ్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి వీడియో సందేశం వినిపించారు. రోడ్డు ప్రమాదాలతో ఓ కుటుంబం పడుతున్న ఇబ్బందుల ఆధారంగా రూపొందించిన సందేశం వీడియో ఆలోచింపజేసింది. గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి.. గ్రామస్తులతో అరైవ్.. అలైవ్ పై ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక×లో భాగంగా పోలీస్ శాఖ ఆద్వర్యంలో ×అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డి సందేశం ప్రకారం యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని, కార్లలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ ఎాటిించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం, భవిష్యత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు, రెసిడెన్షియల్ విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించామని, అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించామని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని, ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి వెళ్లింది మొదలు ఇంటికి వచ్చే వరకూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపు నిచ్చారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళు _న్నామని తెలిపారు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. సిరిసిల్ల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఇటీవల డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రం ప్రారంభించామని తెలిపారు. యువత, విద్యార్థులు ఆటలు ఆడాలని.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే సీఎం కప్ పేరిట 40 విభాగాల్లో పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 300 కోట్ల జీరో టికెట్లపై ప్రయాణం చేసి.. రూ. 10వేల కోట్లు ఆదా చేశారని తెలిపారు. రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, రూ. 2 లక్షల లోపు రుణ మాఫీ చేశామని గుర్తు చేశారు. ఇండ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, వేములవాడ నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లో భాగంగా వివిధ నీటి పారుదల ప్రాజెక్ట్ ల పనులు కొనసాగుతున్నాయని, మల్కపేట ప్రాజెక్ట్ నుంచి నీటి సరఫరా చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని, నూతన కుటుంబ సభ్యుల పేర్లు నమోదు అవుతున్నాయని వెల్లడించారు. రేషన్ కార్డ్ లు ఉన్న అందరికీ సన్న బియ్యం ఇస్తున్నామని, రాష్ట్రంలో 86 శాతం మందికి పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ ఛైర్మన్ తాళ్ళపల్లి ప్రభాకర్, గ్రామ సర్పంచ్ శ్రీహరి, సర్పంచులు ఫోరం మండలాద్యక్షుడు బోయిని దేవరాజ్, వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రామడుగు సర్పంచ్‌కు పరామర్శ

**రామడుగు(జనంసాక్షి):** పితృ వియోగంతో బాధపడుతున్న రామడుగు సర్పంచ్ మహమ్మద్ మొయిజ్ అనీస్ బాయ్‌ను సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర పీసీసీ ఎసీ సెల్ వైస్ చైర్మన్ వెన్నం రాజ మల్లయ్య మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ కరీంనగర్ శుకురోద్దీన్‌లు సోమవారం ఆయన నివాసంలో పరామర్శించారు.ఈ సందర్భంగా వారు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు



## రామడుగులో 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమం

**రామడుగు(జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 'ఆరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రామడుగు మండలంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రామడుగు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వేదిర గ్రామ పంచాయితీలో నిర్వహించిన గ్రామసభలో ఎంపీడీఓ, ఎంఆర్ఓ ఎస్ఐతో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. వారు హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాలకు గల ప్రధాన కారణాలు, ప్రమాదాల వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. ట్రాఫిక్ నియమాలు మరియు రోడ్డు భద్రతా నిబంధనలు ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. గ్రామస్తులు కూడా హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతామని హామీ ఇచ్చారు.ఇదే విధంగా రామడుగు, చిప్పకుర్తి, గుండి, గోపాలరావుపేట గ్రామాలలో కూడా రామడుగు పోలీస్ సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.

## కాంగ్రెస్ నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యాక్షుడికి సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :
ఎల్లారేడ్డిపేట మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శిగా ఎంపికైన వంగ గిరిధర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ముష్కం దత్తాత్రేయగౌడ్‌లను మండల కాంగ్రెస్ నాయకులు మండల కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల నుండి కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ అభివృద్ధికి పాటుపడినందుకు అదిష్టానం గుర్తించి ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఇంకా బాధ్యత పెరిగిందని పార్టీ అభివృద్ధి కోసం, ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడు ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేర బేగం, వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి, డైరెక్టర్లు సూడిది రాజేందర్, గంట లక్ష్మి, బుచ్చ గౌడ్, మెండే శ్రీనివాస్, సర్పంచ్‌లు బాపిరెడ్డి, రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, నాయకులు నంది కిషన్, గుర్రాల రాజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చేన్ని బాబు, కదిరే శ్రీనివాస్‌గౌడ్, ముక్క శంకర్, గుర్రపు రాములు, ఊడుగుల సురేందర్, శ్రీపాల్‌రెడ్డి, అఫ్జల్, రవి, మిర్యాలకర్ చందు, నవాబు, పందిర్ల శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



# మానవ జీవితం మరొకసారి తిరిగి రాదు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 13(జనంసాక్షి) :**
మానవ జీవితం తిరిగి రాదని, మరొకసారి జన్మించలేమని, అలాంటి మన ప్రాణాన్ని కాపాడుకోవడం కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. సోమవారం మండలంలోని గర్రెపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అరైవు అలైవ్, కార్యక్రమం సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరగగా, ముఖ్య అతిథిగా హాజరైన అంబర్ కిషోర్ ఝా, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మద్యం సేవించి ఓవర్ స్పీడ్ తో వాహనాన్ని నడిపి ప్రయాణికులకు డ్యాష్ ఇస్తే ఇతరుల ప్రాణం తీసిన వారం అయితామని మర్డర్తో సమానమని సూచించారు. అంతేకాకుండా తప్పుడు డ్రైవింగ్ చేస్తూ పరిసరాలను గమనించకుండా ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, మనం వాహనం నడుపుతున్నామంటే మన యొక్క మనసును కేంద్రీకరించి పరిసరాలను గమనించి మనం ప్రయాణం చేయాలన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఇతరులకు హాని జరుగుతుందని తద్వారా మనమే బాధ్యులం అవుతామని ఒకవేళ ఆ వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఎంత ఇబ్బందుల పాలు అవుతుందో నేటి యువత అర్థం చేసుకోవాలని వారు సూచించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం కలెక్టర్ ను సర్పంచ్ విరగొని రమేష్ గౌడ్ తో పాటు మాజీ సింగల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించే విధంగా గ్రామ పంచాయతీలో తీర్మాణం చేస్తామన్నారు. అంతేకాకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మద్యం తాగి చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన శుభకార్యాలు జరిగిన మద్యం సేవించడం అనేది ఆనవాయితీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్, ట్రాఫిక్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్, ఎం వి ఐ మధు, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, సీఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ సిఐ అనిల్, ఎస్ఐ చంద్రకుమార్, గ్రామ కార్యదర్శి తో పాటు పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

- సంపూర్ణ ఆరోగ్యంతో బ్రతకడం పై జాగ్రత్తలు తీసుకోవాలి
- రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు బజారున పడుతున్నాయి
- యువత ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి!!!
- రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు కలత చెందుతున్నారు
- తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ తీసుకోవాలి
- ఒకటికి పది సార్లు చెప్పాలి
- వాహనంతో పాటు హెల్మెట్ ఇవ్వాలి
- మద్యం త్రాగ వద్దని చెప్పాలి
- సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించాలి
- ఓవర్టేక్, అధిక స్పీడ్ తో వెళ్ళవద్దని చెప్పాలి
- అరై వ్,ఆ లై, కార్యక్రమంలో రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

# రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా



**విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట**

**వ్యవసాయ కనెక్షన్ల మంజూరు వేగవంతం**

**టిజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**
తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమటెడ్(టీజీఎన్పిడీసీఎల్) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోని 132/33 కెవి, 33/11 కెవి సబ్ స్టేషన్లను సోమవారం తనిఖీ చేశారు. ఆయన విద్యుత్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. పవర్ ఫ్యాక్టర్ 9 వస్తుందని అధికారులు తెలుపగా ఇంకా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపరచుకోవాలని సూచించారు. ఓవర్ లోడ్ ఉన్న ఫీడర్ ఉన్న వాటిని బదలాయింపు చర్యలు చేపట్టాలని, కెపాసిటర్ బ్యాంకులు పెట్టాలని అన్నారు. రైతులకు విద్యుత్ అంతరాయాలుకలగకుండా నిరంతరాయంగా సరఫరా అందించాలని ఆదేశించారు. సబ్‌స్టేషన్ల యార్డ్ పరిసరాలను అన్ని వేళలా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ మౌలిక సదుపాయాలపై సీఎండీ చర్చిస్తూ వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. సీఎండీ మాట్లాడుతూ సెస్ బాధ్యతలు స్వీకరించే సమయానికి ఏప్రిల్ 1 పెండింగ్‌లో ఉన్న 2491 వ్యవసాయ విద్యుత్ దరఖాస్తులను గుర్తించి వీటిని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని ఇప్పటివరకు 431 కనెక్షన్లు ఇచ్చామని మిగిలిన వాటిని నెలవారి ప్రాతిపదికన పూర్తి చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు ఎఈఎస్/ ఎడిఈఎస్ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. కొత్త కనెక్షన్ల కోసం వినియోగదారులు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని పవర్ లూమ్ యూనిట్లపై బిల్లింగ్ భారాన్ని తగ్గించేందుకు, వాటి టారిఫ్ కేటగిరీని కేటగిరి-3 నుండి కేటగిరీ-4 కి మారుస్తూ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఎన్పీడీసీఎల్ ఇప్పటికే దాదాపు 2.0 నుండి 2.5 కోట్ల వ్యయంతో సుమారు 80 సంఖ్యలో 33/11 కెవి సబ్‌స్టేషన్లను నిర్మించామని వెల్లడించారు. అనవసరమైన ట్రిప్పింగ్లను తగ్గించేందుకు ప్రతి సబ్‌స్టేషన్‌లో అత్యాధునిక ట్రాన్స్‌ఫార్మర్లు, బ్రేకర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్తు అవసరాల కోసం 45 కోట్ల అంచనా వ్యయంతో మరో 15 కొత్త సబ్‌స్టేషన్లను మంజూరు చేశామని తెలిపారు. గతంలో సెస్ హయాంలో ఒకే బ్రేకర్ ద్వారా 2-3 ఫీడర్లను అనుసంధానించడం వల్ల తరచుగా అంతరాయాలు కలిగేవని, దీనిని పరిష్కరించేందుకు 1.5 కోట్ల వ్యయంతో అదనంగా 20 బ్రేకర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. విద్యుత్ నిరంతరాయంగా అందేలా సుమారు 30 కోట్ల వ్యయంతో 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్లను వేశామని తెలిపారు. దీనివల్ల ఒక ఫీడర్‌తో సమస్య వచ్చినా, మరో మార్గం ద్వారా విద్యుత్ సరఫరా చేసే వీలుంటుంది అన్నారు. ఇతర 17 జిల్లాల మాదిరిగానే సిరిసిల్లలో కూడా యూఎస్ఎల్‌సి విధానాన్ని అమలు చేస్తున్నామని దీనివల్ల సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు సరళతరం చేయబడ్డాయన్నారు. గతంలో వినియోగదారులు చెల్లించే 20 వేల నుండి 60 వేల వరకు ఉన్న ఓఆర్‌సి ఛార్జీలను రద్దు చేశామని తెలిపారు. వినియోగదారులు చెల్లించాల్సిన రుసుము వ్యవసాయ కనెక్షన్ల కోసం కేవలం కిలోవాట్‌కు 1 వేయి మాత్రమే అన్నారు. నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారు సంబంధిత పత్రాలతో స్థానిక ఏఈ కార్యలయాన్ని సంప్రదించాలన్నారు. పొలం బాట, ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా వదులుగా ఉన్న విద్యుత్ తీగలకు సరిచేయడం మధ్యలో స్తంభాలను ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేశామని అత్యవసర పరిస్థితుల కోసం 1 వేయికి పైగా విద్యుత్ స్తంభాలను సిరిసిల్లలో సిద్దంగా ఉంచామన్నారు. కరీంనగర్ స్టోర్స్ నుండి 5 కోట్ల విలువైన మెటీరియల్ ఇప్పటికే సిరిసిల్లకు తరలించామన్నారు. అంచనాలు, పనుల అమలులో పారదర్శకత కోసం ఎస్ఎపి ఆధారిత సాఫ్ట్‌వేర్ విధానాన్ని ప్రవేశపెట్టి, ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చామని ఉన్నతాధికారులు నిరంతరం సిరిసిల్లలో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తారన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్‌ను అందించేందుకు ఎన్పీడీసీఎల్ కట్టుబడి ఈ క్రమంలో వినియోగదారులు నెలవారి విద్యుత్ బిల్లులను క్రమం తప్పకుండా చెల్లించాలని గృహజ్యోతి వంటి ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు. సీఎండీ వెంట రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ బేతి బిక్షపతి, డివిజనల్ ఇంజనీర్ ఎన్ అంజయ్యతో పాటు ఏడీఈ శ్రీనివాస్, రాజలింగం, ఏఈ పృథ్వీదర్, ఏఓ రాజేందర్‌లు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తల సాధికారతే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- ఏప్రిల్ 14న 'వీ హబ్' నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభం**



**పెద్దపల్లి,ఏప్రిల్ఎ 13(జనంసాక్షి) :**
మహిళలు స్వయం శక్తితో ఎదిగి పారిశ్రామికవేత్తలుగా రాణించేలా ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో లిఏప్రిల్ 14న ఉదయం గం.11-00లకు ఐటి, ఎలక్ట్రానిక్స్ ఊ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు 'వీ హబ్ మహిళా నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని' ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆదాయ మార్గాలను మెరుగుపరుచుకొని స్వంత వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన శిక్షణ అందించబడుతుందని తెలిపారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్‌లో గుర్తింపు వచ్చేలా బ్రాండింగ్, ప్యాకేజింగ్, నాణ్యతా ప్రమాణాలపై నిపుణులచే అవగాహన కల్పించబడుతుందని పేర్కొన్నారు. అలాగే ఉత్పత్తులను సమర్థవంతంగా విక్రయించడానికి అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలు, పోటీ పరిస్థితులను ఎదుర్కొనే విధానాలపై కూడా శిక్షణ అందించబడుతుందని తెలిపారు. గృహిణులతో పాటు డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థినులకు సాఫ్ట్ స్కిల్స్ మరియు ఉపాధి నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వివరించారు. మహిళలు కేవలం ఉత్పత్తుల తయారీదారులుగానే కాకుండా, వాటిని మార్కెట్ చేసే స్థాయికి ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కళాశాలల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**- అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన ఎం.డి.ఖాసిం గ్రామ శివారులో సర్వే నెంబర్ 1211/2 లోని 14 గుంటల భూమి ఆన్ లైన్ లో వేరే పేరు మీద ఉందని, అది తమ పేరు పై మళ్లీ రిజిస్టర్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గండు రాజయ్య వీ.ఎస్.బి బ్రిక్స్ నుండి దుమ్ము ధూళి బూడిద తమ వ్యవసాయ భూమిలోకి వచ్చి కూరగాయల తోటలో పంట నష్టం కలుగుతుందని చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జూలపల్లి మండలం కుమ్మంకుంట గ్రామానికి చెందిన తమ్మననేని మధుకర్ యాదవ్ తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో రేకుల షెడ్డు నిర్మాణానికి అనుమతించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఉష్ణోగ్రత నేపథ్యంలో జిల్లా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**- మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు బయటకు వెళ్ళకూడదు**

**- డాక్టర్ కే ప్రమోద్ కుమార్ (డి ఎం అండ్ ఎచ్ ఓ)**



పెద్దపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) :
జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఎండ వడదెబ్బ కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు మరియు మరణాలను నివారించేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య -ఆరోగ్య అధికారి డాక్టర్, కే ప్రమోద్ కుమార్ సూచించారు.

**- ప్రజలు పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు :**
మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలి. బయటకు వెళ్లేటప్పుడు తలపై గుడ్డ/టోపీ ధరించాలి, గొడుగు వాడాలి. తరచుగా నీరు,(ఓ ఆర్ ఎస్)మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలి. తేలికపాటి, పలుచని, లేత రంగు దుస్తులు ధరించాలి. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువగా జాగ్రత్తగా ఉండాలి. ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి.
బయట నిలిపిన వాహనాల్లో పిల్లలను ఒంటరిగా వదిలేయకూడదు. మద్యం, అధిక కాఫీ, టీ వంటి పానీయాలు తగ్గించాలి.

**వడదెబ్బ లక్షణాలు :**
అధిక జ్వరం (శరీర ఉష్ణోగ్రత పెరగడం)1 3తలనొప్పి, తల తిరగడం,వాంతులు, అలసట,చర్మం ఎర్రబడడం, చెమటలు ఆగిపోవడం. ఈ లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో హీట్ స్ట్రోక్ చికిత్సకు అవసరమైన సౌకర్యాలు, (ఓ ఆర్ ఎస్)మందులు సిద్ధంగా ఉంచబడినట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, చిన్న జాగ్రత్తలతోనే వడదెబ్బ ప్రమాదాలను నివారించవచ్చు అని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి పేర్కొన్నారు.

## గర్రెపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులంలో ఇంటర్ ఫలితాల్లో ఎంపీసీ (979) మార్కులు సాధించిన విద్యార్థి కొండ సంతోష్ యాదవ్



**పెద్దపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి లోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులంలో చదివిన విద్యార్థి కొండ సంతోష్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ లో (979) మార్కులు సాధించి కళాశాలకు 2వ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జింక శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు. పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట (గొల్లపల్లి) గ్రామానికి చెందిన కొండ శ్రీనివాస్ -శ్యామల కుమారుడు. తండ్రి మాటల్లో సంతోష్ చిన్నప్పటినుండే చురుకుగా ఉత్సాహంతో పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించేవాడని, క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లే వాడని అన్నారు. సంతోష్ మాటల్లో విద్యను అభ్యసించి లక్ష్యంతో ముందుకు వెళ్తూ ఉన్నత చదువులు చదువుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయుల,ప్రోత్సాహం,సహకారం గొప్పదని వారికి కృతజ్ఞతలు తెలిపారు. (మమ్మీ,-డాడీ) ప్రోత్సాహంతో ఈరోజు ఇంటర్ లో మంచి మార్కులు సాధించానని ఇంకా ఉన్నత చదువులు చదివి సమాజంలో పేరు తెచ్చుకోవాలని తమ లక్ష్యం అన్నారు.

## సురక్షితంగా గమ్యం చేరడమే అరైవ్ అలైవ్. కార్యక్రమం

**- పెద్దపల్లి మహిళా ఎస్ ఐ ఎ రాజమణి**

**పెద్దపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) :**
ప్రతి వాహనదారులు సురక్షితంగా గమ్య స్థానాలకు చేర్చడమే అరైవ్ అలైవ్ కార్యక్రమం అని పెద్దపల్లి మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ రాజమణి అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం లోని బ్రాహ్మణ పల్లి లో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో బాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యం లో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రాజమణి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, వాహనాలకు ధ్రువపత్రాలు, వాహనాలు నడిపే వారికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల రోజారాణి - విజయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి ఝాన్సీ,ఉప సర్పంచ్ శేఖర్,గ్రామస్థులు పాల్గొన్నారు.

